# బిల్లులు లేకుండా ఇసుక తరలింపు.. లారీ సీజ్

**సీతానగరం, పెన్ పవర్, మే 15:** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బిల్లులు లేకుండా, అధిక లోడుతో ఇసుకను తరలిస్తున్న లారీని రవాణా శాఖ అధికారులు పట్టుకున్నారు.సీతానగరం మండలంలోని మునికూడలి ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ ఎస్సై యు.వి.వి. సత్యనారాయణ శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లులు లేకుండా, అనుమతించిన పరిమితికి మించి ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీని అధికారులు అడ్డుకున్నారు.లారీ డ్రైవర్‌ను బిల్లులు, రవాణా అనుమతి పత్రాలు చూపించాలని కోరగా ఎటువంటి సరైన పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం లారీని సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యల కోసం కేసు



నమోదు చేసినట్లు సమాచారం.ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# బడి బయట విద్యార్థులందరినీ పాఠశాలల్లో చేర్పించాలి






- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి
- విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ కె. దినేష్ కుమార్ సమీక్ష

**రంపచోడవరం, పెన్ పవర్, మే 15 :-** పోలవరం జిల్లాలో ప్రతి గ్రామంలో బడి బయట ఉన్న విద్యార్థులందరినీ తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో మండల విద్యాశాఖ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఏజెన్సీ డీఈవోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, విద్యా కమిటీలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు దాటిన బాలబాలికల జాబితాను సేకరించి సమీప పాఠశాలల్లో చేర్పించాలని, ఐదో తరగతి పూర్తి చేసి ఆరో తరగతిలో చేరే విద్యార్థుల వివరాలను కూడా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య, ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్స్ వివరాలపై ఆయన ఆరా తీశారు.ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక సబ్జెక్ట్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. క్లాసులకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లను సందర్శించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలు, బడి బయట ఉన్న పిల్లల జాబితాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల పూర్తి డేటాను సిద్ధం చేయాలని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు విధానంపై కూడా సమీక్షించారు.ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్లు బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. డ్రాప్ అవుట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచాలని సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి నూటికి నూరు శాతం పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు.విద్యాశాఖలో విధులపై అలసత్వం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో పోలవరం జిల్లా విద్యాశాఖకు మంచి గుర్తింపు వచ్చేలా క్వాలిటీ విద్య అందించేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు ముత్యాలరావు, బాపిరాజు, ఏ.ఎల్. నరసింహారావు, కె.వి.వి.ఎస్. నారాయణ, ఆర్.ఎల్. శ్రీనివాసరావు, బాలుదొర, సుబ్రహ్మణ్యం, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కృష్ణమోహన్, జె. శంభుడు తదితరులు పాల్గొన్నారు.

# దిగారో..ఎక్కలేరంతే..!



**ఏలూరు మే15 పెన్ పవర్ :** పెదపాడు -హనుమాన్ జంక్షన్ హనుమాన్ నగర్ బ్రిడ్జి వద్ద నుండి కలపర్రు టోల్‌గేటు వరకు ఉన్న మినీ బైపాస్ ఆర్ అండ్ బి రహదారులు వాహనచోదకులకు ఇబ్బంది కరంగా మారాయి. కొన్నేళ్లుగా వర్షానికి రోడ్డుకు ఇరువైపులా కోతకు గురైంది.ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో రోడ్డు దిగి తిరిగి రోడ్‌పైకి రావాలటే వాహనచోదకులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.మరమ్మత్తులు చేయడంలో అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని వాహనాల చోదకులు వాపోతున్నారు.ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్లును బాగుచేయాలని కోరుతున్నారు

# డెంగ్యూ, మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత





జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 15 :-** పోలవరం జిల్లాలోని ప్రతి గ్రామంలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 16న నిర్వహించనున్న జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ వేర్వేరుగా డెంగ్యూ నివారణ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. "నా ఇంటి ఆవరణ - నా కుటుంబం -- నా సమాజం ఆరోగ్యం" అనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధి నివారణకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా శుభ్రత పాటించాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో ఎక్కడికక్కడ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డెంగ్యూ వ్యాధి నివారణపై చైతన్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీఎంహెచ్ఓ పి. సరిత, జిల్లా మలేరియా అధికారి భాస్కర్, సబ్ యూనిట్ అధికారులు వైవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం ఆర్డీవోగా కె. స్వాతి బాధ్యతల స్వీకరణ





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 15 :**పోలవరం జిల్లా రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీవో) కె. స్వాతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఆమెకు స్వాగతం పలికారు.అనంతపురం జిల్లా హిందూపురం మండలం గురువనహళ్లి గ్రామానికి చెందిన కె. స్వాతి 2022 ఏపీపీఎస్ గ్రూప్-1 ఫలితాల్లో 8వ ర్యాంకు సాధించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. అనంతరం గుంటూరు జిల్లాలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ పొందిన ఆమెను రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం ఆర్డీవోగా నియమించింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడమే కాకుండా, ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రెవెన్యూ పరిపాలనలో పారదర్శకతకు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు.బాధ్యతలు స్వీకరించే ముందు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారుఈ కార్యక్రమంలో తహసిల్దార్లు సిహెచ్ బాలాజీ, సిహెచ్ శ్రీనివాసరావు, ఏ. సత్యనారాయణ, కే. సత్యనారాయణ, దొరకయ్య, అమ్మాజీ, వేణుగోపాల్, ఏవో ఎం. సావిత్రి, డిప్యూటీ తహసిల్దార్లు సరిత, శివ, జిలాని, త్రిమూర్తులు, సిహెచ్ చంటి, అలెగ్జాండర్, దాసు, విజయశాంతి, అశోక్ తదితరులు పాల్గొని నూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జూన్ 12 నాటికి బడి బయట విద్యార్థులు ఉండకూడదు

**- కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 15:**రాష్ట్రంలో విద్యార్థుల నమోదు శాతం పెంపు, బడి బయట ఉన్న పిల్లలను పూర్తి స్థాయిలో పాఠశాలల్లో చేర్పించడం లక్ష్యంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్ అమరావతి నుంచి కలెక్టర్లు, సమన్వయ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొని, అనంతరం జిల్లా స్థాయి అధికారులతో కలిసి విద్యా శాఖ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, జిల్లాలో విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాకు 10,711 మంది విద్యార్థుల నమోదు లక్ష్యంగా నిర్ణయించగా, ప్రస్తుతం మొదటి తరగతిలో 4,962 మంది విద్యార్థులు నమోదు అయినట్లు వివరించారు. జూన్ 12వ తేదీ నాటికి బడి బయట ఉన్న ప్రతి విద్యార్థిని గుర్తించి, ఆయా కేటగిరీల వారీగా పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థి తదుపరి తరగతిలో తప్పనిసరిగా చేరేలా విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రాప్‌అవుట్ విద్యార్థుల వివరాలు సేకరించి, వారి తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో నిర్వహించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసి విద్యార్థుల చేరికలు పెంచాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె. వాసుదేవరావు, ఎస్ఎస్ఏ పీడీ ఎస్. సుభాషిణి, జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ డైరెక్టర్ ఐ. శారద, జిల్లా వొకేషనల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## గౌడ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన కంబాల శ్రీనివాస రావు బహిరంగ క్షమాపణ చెప్పాలి.

- గౌడ కుల నాయకుడు రేలంగి అప్పారావు డిమాండ్...



**గోకవరం పెన్ పవర్ మే 15 :--** గౌడ కులస్తులను అవమానపరిచే విధంగా కంబాల శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలకు తనకు తానుగా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని గౌడ కుల నాయకుడు రేలంగి అప్పారావు అన్నారు. దీనికి సంబంధించి గోకవరం మీడియాకు ఒక ప్రకటన ఆయన విడుదల చేసారు తను ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతో ఒక గౌరవప్రదంగా ఉన్న కంబాల శ్రీనివాసరావు గౌడ కులాన్ని కించపరిచే విధంగా గురువారం ఆయన విడుదల చేసిన వీడియోలో వ్యాఖ్యలు పరిశీలిస్తే అహంకారానికి నిదర్శనం గా ఉందని తక్షణం గౌడ కులస్తులందరికీ కంబాల శ్రీనివాసరావు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తుల గ్రహానికి లోనవుతారని గోకవరం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు గౌడ కుల నాయకుడు రేలంగి అప్పారావు హెచ్చరించారు.ఎన్నో ప్రభుత్వాలు మారిన గౌడ కులాన్ని ఏప్రభుత్వం పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం గౌడ కులస్తులకు గౌరవాన్ని ఇచ్చి జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం చెందిన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బీజేపీ నాయకుడు గౌడ కులస్తుడైన మట్ట మంగరాజును కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారని అటువంటి వ్యక్తిని అవమానపరిచే విధంగా మాట్లాడడం అంటే కులాహంకారమైనని తన పేరుతో గౌడ కులస్తులనే అవమానపరిచే విధంగా సోషల్ మీడియా వేదికగా కంబాల శ్రీనివాసరావు విడుదల చేసిన వీడియో గౌడ్ కులాన్ని అవమాన పరిచినట్లుగా ఉందని అది కంబాల శ్రీనివాసరావు అహంకారానికే నిదర్శనం అని రేలంగి అప్పారావు తనదైన స్టైల్ లో మండిపడ్డారు. గౌడ కులస్తులపై తన అహంకారాన్ని చూపించిన కంబాల శ్రీనివాసరావు యావత్ గౌడ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్గా రాష్ట్రంలోనే ప్రోటో కాల్ ఉన్న వ్యక్తి మట్ట మంగరాజు ను బహిరంగంగా పేరు పెట్టి విమర్శించడం కేవలం ఆయన వ్యక్తిగతం కాదని గౌడ కులానంతడిని అవమానపరిచిన విధంగా ఉందని ఇలాంటి వ్యాఖ్యలు చేసే వ్యక్తి పైకి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని అయన అన్నారు.పదేపదే మట్ట మంగరాజు మట్ట మంగరాజు అనడం గౌడ కులాన్ని అవమాన పరచినట్లేనని తక్షణం తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని గౌడ కులానికి క్షమాపణ చెప్పలని క్షమాపణ చెప్పని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తుల ఆగ్రహానికి గురవలసి ఉంటుందని రేలంగి అప్పారావు హెచ్చరించారు.

## హితకారిణి సమాజం లో పరిపాలన లోపాలు

- అసిస్టెంట్ కమిషనర్ (ఈ.వో ) ఏడాది కాలంగా విధులకు గైరాహాజార్
- ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, మే 15 :**నగరంలోని హితకారిణి సమాజం పరిపాలనా కార్యాలయాన్ని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శుక్రవారం సమాజం చైర్మన్ యాళ్ల ప్రదీప్తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సంస్థ నిర్వహణలో తీవ్ర పరిపాలనా లోపాలు, నిర్లక్ష్యాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తించారు.

తనిఖీ లో కార్యాలయ హాజరు పట్టి, మినిట్స్ బుక్, పరిపాలనా రికార్డుల అంశాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ క్రమంలో అసిస్టెంట్ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె వినోద్ కుమార్ సుమారు ఏడాది కాలంగా విధులకు హాజరవడం లేదని కార్యాలయ సిబ్బంది జగదీష్ ఎమ్మెల్యే వాసు దృష్టికి తీసుకు వచ్చారు. సెలవు సమయంలో మరో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారని , సంస్థ పరిపాలన నిర్లక్ష్యానికి గురైనట్లు ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ. ఓ గైర్హాజరు వల్ల రికార్డ్ అసిస్టెంట్ జగదీష్ స్వత పరిపాలన చేస్తున్నట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. హాజరు పట్టిక సంతకాలలో తీవ్ర వ్యత్యాసాలు, మార్పులు బయటపడినట్లు వెల్లడించారు. కొన్నిచోట్ల ఖాళీ ఎంట్రీలు, అనంతరం సంతకాలు చేర్చినట్లు ఉన్నాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. సమావేశాల మినిట్స్ బుక్ పూర్తి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గత ఏప్రిల్ నెలలో 6, 16, మే 7 తేదీలలో నిర్వహించిన సమావేశాల తీర్మానాలు, చర్చల ప్రక్రియలు నమోదు చేయలేనట్లు వెల్లడించారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సరిదిద్దే చర్యలు తీసుకోకపోవడం దురదృష్ట కరమని ఎమ్మెల్యే వాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. హితకారిణి సమాజం సంస్థలో పరిపాలనా నిర్లక్ష్యం, రికార్డులలో అవకతవకలు సహించబోమని స్పష్టం చేశారు. సంబంధిత శాఖ ఉన్నతా ధికారులు జోక్యం చేసుకొని, పత్రాలు, ఫోటోలు, రికార్డుల ఆధారంగా సమగ్ర విచారణ నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎండోమెంట్ కమిషనర్ కె రామచంద్ర మోహన్ కు లేఖ రాశారు

## బాలికల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి



**సీతానగరం, పెన్ పవర్, మే15:**సమాజంలో చిన్న వయసు నుంచే ఆరోగ్యం పై అవగాహన పెంచడం వల్ల పలు రుగ్మతల నుంచి వారిని ఆరోగ్యం వంతులుగా సిద్ధం చేసుకోవచ్చని బొబ్బిలంక ఎమ్ ఎల్ హెచ్ పి. డాక్టర్ యేసు రాణి అన్నారు. కోరుకొండ ఐసిడిసి ప్రాజెక్టు పరిధిలోని సీతానగరం మండలంలోని ముగ్గళ్ళ సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోరి వికాసం కార్యక్రమం లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యంపై మాట్లాడారు 16 ఏళ్ల లోపు వయసులోనే ఆరోగ్యం పై పూర్తి చైతన్యవంతులుగా మారాలి అన్నారు.ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. అంగన్వాడి కార్యకర్తలతో పాటు పిల్లలు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ముగ్గళ్ళ సెక్టార్లో అంగన్వాడి కేంద్రాల్లో కిషోరి వికాసం పై వేసవిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అధికారులు అభినందించారు. ఎమ్ఎల్ హెచ్ పి పావని, ఏఎన్ఎం కృష్ణ వేణి, ఆశా వర్కర్ మాధవి, సుకన్య, అంగనవాడి వర్కర్స్ సుబ్బలక్ష్మి, రోహిణి, రత్నకుమారి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

## గోదావరి పుష్కరాలు-- 2027కు సమగ్ర ప్రణాళికలు



చెన్నై బృంద సభ్యుల సమీక్షలో కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 15:**రానున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేం దుకు పూర్తి సహాయ, సహకారాలను అందించాలని అధికారులను కమిషనర్ రాహుల్ మీనా కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ బృంద సభ్యులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ పై చర్చించారు. మహాశివరాత్రి సమయంలో అనుసరించిన విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, రియల్ టైం క్రౌడ్ మేనేజ్మెంట్ అమలు తీరును బృంద సభ్యులకు కమిషనర్ వివరించారు. ఆర్ఎంసిలో జరుగుతున్న ప్రాథమిక పనులు, ఘాట్ల లోమౌలిక వసతులు, రద్దీ నియంత్రణ, రహదారుల అనుసంధానం, ట్రాఫిక్ యాజమాన్యం, భద్రతా చర్యలు, పార్కింగ్, పాదచారుల మార్గాలపై విస్తృతంగా చర్చించారు. ఎంట్రీ పాయింట్ల యాత్రికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. బృంద సభ్యులు మాట్లాడుతూ, నగరంలోని ప్రధాన రహదారులు, పుష్కర్ ఘాట్, కోటిలింగాల ఘాట్, సరస్వతి ఘాట్, పుష్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో పుష్కర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ బృంద సభ్యులు పూనం, రవిశంకర్, ప్రతిభ, రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మహేష్, మనోజ్ కుమార్, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎంహెచ్ఓ వినూత్న, ఈఈలు మదర్సా అలీ, మాధవి, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అధికారులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పెదపాడు మండలంలో ఇళ్ల గణన..నత్తనడక !



–ఈనెల 30 లోగా పూర్తయ్యేనా..?

**ఏలూరు మే 15 పెన్ పవర్ :** జిల్లాలో ఏలూరు రెవిన్యూ డివిజన్ పరిధి దెందులూరు నియోజక వర్గం పెదపాడు మండలంలో జనగణన తొలి విడతలో భాగంగా ఒకటో తేది నుండి చేపట్టిన ప్రక్రియ మండల కేంద్ర పెదపాడు తో పాటు వట్లూరు, అప్పనవీడు, ఏపూరు, తాళ్లగూడెం, వట్లూరు, సత్యవోలు, సకలాకొత్తపల్లి, కొత్తూరు, కొణికి, మందకొడిగా సాగుతోంది.మండలంలోని పంచాయితీలను బ్లాకులుగా విభజించి వివరాలు సేకరిస్తున్నారు.ఈ నెల 30లోగా మొత్తం ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంది.

20 నిమిషాలకు పైగా సమయం

ఈ సారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతోంది.సీఎంఎంఎస్ యాప్ ద్వారా నమోదు చేస్తూ ఆన్లైన్లో వివరాలు పొందు పరుస్తున్నారు.ఒక్కో ఇంటివద్ద 20 నిమిషాలకు పైగా సమయం పడుతోందని ఎన్యూమరేటర్లు చెబుతున్నారు.ఒక్కో బ్లాక్లో 200 ఇళ్లను కేటాయించారు.ఒక్కో ఎన్యూమరేటర్ రోజుకు 20 నుంచి 30 ఇళ్ల గణన పూర్తి చేయాలని లక్ష్యాలు విధించారు.దీనికి అనుగుణంగా ప్రక్రియ సాగడంలేదు.ఎండల నేపధ్యంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల నమోదుకు విరామం ఇవ్వాలని ఆద్నశించారరు.కొన్ని బ్లాకులలో ఇప్పటికీ నమోదు ప్రారంభం కాలేదు.మండలంలోని మొతం కుటుంబాలకు గానూ ఇప్పటివరకు చేసినవి కేవలం 25 శాతం పూర్తి కాలేనట్లు డేటా వెల్లడిస్తోంది.

ఈ నేపథ్యంలో ఎప్పటికి పూర్తి చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

33 అంశాల సేకరణ

గణనలో మొత్తం 33 అంశాలను ఎన్యుమరేటర్లు సేకరిస్తున్నారు.ఇంటి స్వభావం, సొంతిల్లా,అద్దెకుంటున్నారా..?ఎంత మంది నివసిస్తున్నారు.ఇంటి యజమాని పేరు,విద్యుత్ సౌకర్యం ఉందా,మరుగుదొడ్డి,వ్యవర్ధాలు సెప్టిక్ ట్యాంకు లోనికి వెళుతున్నాయా? డ్రైనేజీలో కలుస్తున్నాయా? తాగునీటి కుళాయి ఉందా? వంటగ్యాస్, కేబుల్ ఇంటర్ నెట్, ల్యాప్టాప్ మొబైల్ ఉన్నాయా,ద్విచక్ర వాహనం,కారు,జీపు,వ్యాన్ కలిగి ఉన్నారా?తదితర వివరాలు నమోదు చేస్తున్నారు.

గుర్తింపు కార్డుల జారీ

గణకులకు ప్రభుత్వం గుర్తింపుకార్డులు ఇచ్చింది.వీరు వస్తేనే వివరాలు తెలియజేయాలని జిల్లా అధికారులు సూచించారు.ఎన్యూమరేటర్ నిజమైన వారా? కాదా? అనేది యజమానులు ముందుగా తెలుసుకోవచ్చు.సిబ్బంది వవరాలు నమోదు చేసిన తరువాత మొబైల్కు ఒటిపి వస్తుంది.వీలైనంత త్వరగా ఇళ్ల గణన పూర్తి చేస్తామని ఎండివో అమీల్ జమ తెలిపారు.

## ప్రత్తిపాడు లో కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 15.**కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 5 వ రోజు కార్యక్రమంలో భాగంగా పెంటపాడు మండలం పరిధిలోని ప్రత్తిపాడులో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపెర్వైజర్ సీఎహ్ కె. దుర్గ భవాని హాజరై మే 1 నుంచి జూన్ 9వ తారీకు వరకు ప్రతి మంగళవారం శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని . దానిలో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమంలో పిల్లలకు హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్ అనే అంశం గురించి వివరించడమైంది ఎయిడ్స్ అనేది అంటు వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి దీనికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని కావున మీ ఆరోగ్యం మీ భవిష్యత్ కి చాలా ముఖ్యమైనది పిల్లలకు అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ జేమ్స్ అంగన్వాడీ కార్యకర్తలు, మరియు కిషోర్ బాలికలు, బాలురు హాజరైనారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ ఎంతో అవసరం






- అత్తిలి, మంచిలి పీహెచ్సీల లో హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం పరిశీలన
- రాష్ట్ర జేఎస్ఐ అధికారి డాక్టర్ శృతి

**అత్తిలి, పెన్ పవర్, మే 15:**మండలంలోని అత్తిలి, మంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల లో శు క్రవారం నిర్వహించిన హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రాష్ట్ర జేఎస్ఐ అధికారి డాక్టర్ శృతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వ్యాక్సిన్ నిర్వహణ విధానం, నమోదు ప్రక్రియ, బాలికలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, వైద్య సిబ్బంది పనితీరును ఆమె సమీక్షించారు. వ్యాక్సిన్ కార్యక్రమం సక్రమంగా కొనసాగుతున్న తీరును అభినందిస్తూ ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శృతి మాట్లాడుతూ బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ప్రస్తుతం మహిళల్లో అధికంగా కనిపిస్తున్న క్యాన్సర్ వ్యాధులలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటిగా మారుతోందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ ఆడపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తప్పనిసరిగా హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ వ్యాక్సిన్పై అపోహలు లేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. బాలికల భవిష్యత్ ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా డీఐఓ డాక్టర్ దేవసుధ, అత్తిలి పీహెచ్ సీ వైద్య అధికారిని డాక్టర్ ఆర్. సురేఖ, మంచిలి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ వైద్య సిబ్బంది శాంతి మూర్తి , సౌమిత్, జి. ప్రమీల రాణి, వెంకటరాజు, ఎండి దిల్షద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఇలాగైతే వ్యాధులు రావా..!



**పెన్ పవర్, మే 15** దెందులూరు నియోజక వర్గం పెదపాడు మండలం వీరమ్మకుంట గ్రామ పంచాయితీ పరిధిలోని శివారుప్రాంతమైన వెంకటాపురం లో నివాసగృహాల మధ్య ఉన్న కాలువ మురుగుతో నిండిపోయింది.గ్రామ పంచాయితీకి శివారున ఉండటంతో ఈ కాలనీని పర్యవేక్షణాధికారులు పట్టించుకోవడం లేదు.కాలనీలోని రహదారిపై మట్టి కుప్పలుగా పోయడంతో కాలనీలోని పాదచారులు,ద్విచక్ర వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంచాయితీ సిబ్బందికి పలు మార్లు చెప్పినా పటిట్టంచుకోవడం లేదని,పది రోజులకోసారి కూడా చెత్త,డ్రెయిన్లు శుభ్రపరచడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రెయిన్లు శుభ్ర పరచక పోవడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని నివాసితులు ఆరోపిస్తున్నారు.పర్యవేక్షణాధికారులు పరిశీలించి చర్యలు తేసుకోవాలని కోరుతున్నారు.

